క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాట్లు పూర్తి

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరుకానున్న ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఉదయగిరిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో 2,336 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఈ నెల 5,6 తేదీల్లో తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 85 ఏళ్లకుపైబడిన వృద్ధులు, దివ్యాంగులు 173 మంది హోమ్‌ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా, ఇప్పటి వరకు 71 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

రామిరెడ్డికి మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం



వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రామిరెడ్డి కుటుంబ సభ్యులు

కావలి: ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా కుటుంబ సభ్యులు పట్టణంలోని రెండో వార్డులో శనివారం విస్తృత ప్రచారం చేపట్టారు. రామిరెడ్డి తనయుడు బాలసాకేత్‌రెడ్డి, కోడలు మహిమరెడ్డి, కుమార్తె సంహితరెడ్డి, అల్లుడు అఖిలేష్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి త్వరలో జరిగే ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 2వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోండి



అల్లూరులో సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీనివాసులరెడ్డి

అల్లూరు: సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు కల్పిస్తున్నామని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అల్లూరు ఎస్సై శ్రీనివాసులరెడ్డి కోరారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో శనివారం కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ప్రశాంత ఎన్నికలకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి పెయింటర్స్ మద్దతు



అల్లూరు: మండల పెయింటర్స్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు, సభ్యులు వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటించారు. అల్లూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మేడా మాధవ్ ఆధ్వర్యంలో 60 మంది పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నెమాల సుకుమార్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్‌ను శనివారం కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పాటు పడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తమ మద్దతు అని పేర్కొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించుకునేందు తమ వంతు కృషి చేస్తామన్నారు.

తమ్ముళ్ల ఆశలు గల్లంతు

ఉదయగిరిలో నివురు కప్పిన నిప్పులా అసమ్మతి

- కాకర్ల ఒంటెత్తు పోకడ, అహంకార ధోరణితో బొల్లినేని దూరం
- మారని అసమ్మతి నేతల తీరు
- తలలు పట్టుకుంటున్న కాకర్ల వర్గీయులు
- సీటు ఖరారు విషయంలో అధిష్టానం తీరుపై నేతలు అగ్రహం
- అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకుంటున్నామని ఆవేదన



ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గం ఆది నుంచి వైఎస్సార్‌సీపీకి కంచుకోట. సార్వత్రిక పోరుకు చివరి ఏడాదిలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీడీపీకి ఉదయగిరి సీటు గెలుపుపై ఆశలు చిగురించాయి. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు ఉదయగిరి సీటును మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుకు కాదని ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కు ఇవ్వడంతో ఆ పార్టీలో రాజుకున్న వర్గ విభేదాలు ఇంకా చల్లారలేదు. కాకర్ల ఓటమే తన ధ్యేయం అంటూ బొల్లినేని బాహాటంగానే ప్రకటించారు. అప్పటి నుంచి కాకర్ల సురేష్ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. అధినేత వారించినా, వార్నింగ్ ఇచ్చినా బొల్లినేని లెక్క చేయలేదు. తెరచాటున టీడీపీ ఓటమి కోసం పావులు కదుపుతున్నారు. ఈ విషయం అధినేతకు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. బొల్లినేనిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాకర్ల వర్గీయులు అధినేత చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. అయినా బొల్లినేనికి కేంద్ర బీజేపీ పెద్దల వద్ద మంచి పలుకుబడి ఉండడంతో ఆయనపై చర్యలకు భయపడుతున్నారు. ఎన్నికలకు మరో పది రోజుల వ్యవధి మాత్రమే ఉండడం.. పార్టీలో అసమ్మతి నివురు కప్పినా నిప్పులా ఉండడంతో టీడీపీ క్యాడర్‌లో ఆందోళన వెంటాడుతోంది.

వైఎస్సార్‌సీపీ నుంచి చంద్రశేఖరరెడ్డి బహిష్కరణతో..

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో ఉదయగిరి ఎమ్మెల్యే చంద్రశేఖరెడ్డి టీడీపీకి అనుకూలంగా ఓటు వేశారనే ఆరోపణలతో ఆయన్ని పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీ సస్పెండ్ చేసింది. దీంతో టీడీపీలో ఆశలు ఆరంభమయ్యాయి. ఉదయగిరిలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ క్యాడర్ బలంగా ప్రచారం చేసింది. ఈ నేపథ్యంలో సీటు కోసం బొల్లినేని రామారావు, కాకర్ల సురేష్ పోటీ పడ్డారు. లోకేశ్ చలువతో కాకర్లకు ఉదయగిరి సీటు వచ్చింది. దీంతో బొల్లినేని ఫైర్ అయ్యారు. తన అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేసి కాకర్లకు వ్యతిరేకంగా పనిచేయాలని నిర్ణయించారు. బొల్లినేనిని శాంతపరిచేందుకు కాకర్ల, చంద్రబాబు, బీద రవిచంద్ర ఎంత ప్రయత్నించినా వినలేదు. కాకర్లకు సీటు ఖరారు చేసిన నాటి నుంచి పార్టీ ప్రచారంలో పాల్గొనలేదు. తన ముఖ్య అనుచరులకు టచ్‌లో ఉంటూ కాకర్లకు చెక్ పెట్టేందుకు పావులు కదుపుతున్నారు.

బొల్లినేనిని డోంట్ కేర్

తన ఓటమికి యత్నిస్తున్న బొల్లినేని రామారావును కాకర్ల వర్గీయులు లెక్క చేయడంలేదు. తనను ఎలా ఓడిస్తాడో తాను కూడా చూస్తాను అంటూ కాకర్ల బొల్లినేనికి ప్రతి సవాల్ విసిరారు. అనుమానం ఉన్న బొల్లినేని వర్గానికి చెందిన ముఖ్యనేతలపై ప్రత్యేక నిఘా పెట్టారు. పార్టీలో సమస్యలు సృష్టిస్తున్న కొండాపురం బొల్లినేని అనుచరులపై కాకర్ల ఫైర్ అయ్యారు. పార్టీకి పని చేయండి లేదంటే వెళ్లిపోండి అని అనడంతో వారు మనస్తాపం చెంది అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల్లో సైలెంట్‌గా దెబ్బతీయాలని బొల్లినేని వర్గీయులు కాచుకు కూర్చున్నారు.

గెలుపు ఆశల నుంచి ఓటమి అంచుల వరకు

ఉదయగిరిలో టీడీపీ గెలుపు సులభమని ఆ పార్టీ క్యాడర్ సంబరాలు జరుపుకొంది. కానీ ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేరు ప్రకటించడంతో పరిస్థితి మారిపోయింది. ఉదయగిరిపై మేకపాటి కుటుంబానికి మంచిపట్టు ఉండడం, మరోసారి అదే కుటుంబం నుంచి అభ్యర్థి ఖరారు కావడంతో టీడీపీలో గెలుపుపై ఆశలు సన్నగిల్లాయి. అంతేకాక ఉదయగిరి సీటును ఆశించిన బొల్లినేనికి బదులుగా కాకర్లకు ఇవ్వడంతో ఆ పార్టీలో మరింత అసమ్మతి సెగలు కమ్ముకున్నాయి. కాకర్ల రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా తింటున్నారే తప్ప పార్టీ గెలుపు కోసం పనిచేసే వారు చాలా తక్కువగా ఉన్నారు. దీంతో కాకర్ల సురేష్ అసహనానికి గురవుతున్నారు.

వెంటాడుతున్న అసమ్మతి

కాకర్ల సురేష్ పేరు ప్రకటించక ముందు టీడీపీ గెలుపు సులభమే అని ఆ పార్టీ క్యాడర్ భావించింది. కానీ బొల్లినేని రూపంలో అసమ్మతి సెగ గెలుపు ఆశలుపై నీళ్లు చల్లినట్లైంది.పార్టీలో రాజుకున్న అసమ్మతి సెగ రోజురోజూకు పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో టీడీపీకి అనుకూలంగా పనిచేసే క్యాడర్ సన్నగిల్లింది. దీంతో పార్టీ గ్రాఫ్ రోజురోజుకు దిగజారుతోంది. అసమ్మతి నేతలతో సతమవుతున్న కాకర్ల ఒక దశలో సహనం కోల్పోయి గెలిస్తే ఇక్కడ ఉంటా...లేకపోతే అమెరికా వెళతా..మీరు నన్ను బెదిరించేది ఏమిటంటూ ఇటీవల ఫైర్ అయ్యారు. దీంతో అసమ్మతి నేతలు తమ పంథాను మార్చుకున్నారు. కాకర్లకు అనుకూలంగానే ఉంటూ ఆయన వద్ద పెద్ద మొత్తంలో మింగేస్తున్నారు. ఓటింగ్ సమయంలో హ్యాండ్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో వైఎస్సార్‌సీపీకి కంచుకోట వంటి ఉదయగిరి కోటపై టీడీపీ జెండా ఎగరవేయడం సాధ్యం కాదని టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ప్రజాదరణ వైఎస్సార్‌పీకి కలిసి వచ్చే అంశం కాగా, చంద్రబాబు మాటపై జనానికి నమ్మకం లేకపోవడం..పార్టీలో అసమ్మతి సెగలు, నిర్లప్తంగా ఉన్న పార్టీ క్యాడర్ వెరసి.. ఉదయగిరిలో టీడీపీ ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

నేడు విజయసంకల్పయాత్ర

వరికుంటపాడు: మండలంలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయసంకల్పయాత్రను ఆదివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మండలపు తిరుపతినాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నల్లబోతులవారిపల్లి, 5 గంటలకు ఇస్కపల్లి, 6 గంటలకు పెద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో యాత్ర సాగుతుందని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక




పార్టీలో చేరిన వారితో మేకపాటి అభినవ్‌రెడ్డి

దుత్తలూరు: మండలంలోని కొత్తపేట ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులమై తాము వైఎస్సార్‌సీపీలో చేరామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన తాము త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తొలుత అభినవ్‌రెడ్డి నర్రవాడ వెంగమాంబ పేరంటాలును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వెంగనపాళెం సర్పంచ్ వెంగయ్య, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, కండ్లగుంట వెంకట్‌రెడ్డి, నాగోతు చిన్న, కంభం మురళీమోహన్ రెడ్డి, కండ్లగుంట కృష్ణారెడ్డి, తిరుపాల్‌నాయుడు, జాను, సురేష్, ఏవీఆర్, వేణు, బంకా వెంగళ్‌రెడ్డి, మద్దిరెడ్డి దేవానందం తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని గెలిపించండి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసిన వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దగదర్తి మండలంలోని కాట్రాయపాడు, ధర్మవరం, లింగాలపాడు, మనుబోలుపాడు పంచాయతీల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాలను మార్చేందుకు ఉపయోగపడ్డాయా..లేదా అన్నది ప్రతిఒక్కరూ చూడాలన్నారు. ప్రజల జీవితాలను బాగు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మనమందరం అండగా నిలవాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని టీడీపీ అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. మీ కళ్లెదుటే ఉన్న స్కూల్ ఎవరి వల్ల అభివృద్ధి చెందింది..మీ ఊళ్లో సచివాలయం..రైతు భరోసా కేంద్రం.. ఎవరి వల్ల వచ్చిందనేది చూడాలని, ఇతరుల మాటలు నమ్మి మోసపోకూడదన్నారు. ముఖ్యమంత్రి బొమ్మ పాసు పుస్తకం మీద ఉంది కనుక ఆ భూమిని జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటారని చంద్రబాబు చెబుతున్నారని, కారణం ఏమిటంటే వాళ్లకు ఆరోపించడానికి ఏమీ లేకనే ఇలాంటి విష పూరితమైన నీచపు ప్రచారాలకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి భూములు లాక్కుంటారని చంద్రబాబు ఎల్లో మీడియాతో కలిసి అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భూములు తీసుకునేవారే అయితే మీ దగ్గర నయా పైసా కూడా తీసుకోకుండా సర్వేలు చేయించి, హద్దు రాళ్లు పాతించి పాసుపుస్తకాలు అందించే పని చేస్తారా ? భూములు తీసుకునే వారైతే రాష్ట్రంలోని 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు..రూ.12,800 కోట్లు ఖర్చు పెట్టి భూమి కొని, లేఅవుట్లు వేసి ఇళ్ల పట్టాలు ఇస్తారా? 75 ఏళ్ల క్రితం ఇచ్చిన అసైన్డ్ ల్యాండ్స్‌పై పూర్తి హక్కులు పేదలకు కల్పిస్తారా ? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడం చంద్రబాబుకు తెలిసిన గొప్ప విద్య అన్నారు. వాటిన్ని నమ్మొద్దని ఎమ్మెల్యే సూచించారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక భరోసా కల్పించిన జగనన్నకు అండగా నిలబడాలని కోరారు.

కావలి టీడీపీ అభ్యర్థి ప్రమాదకారి

కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యంత ప్రమాదకారి అని, నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రామిరెడ్డి సూచించారు. పరిచయాలు, స్నేహాలు, అవకాశాలు, అవసరాలు, సమస్యలు ఇలా ప్రతిఒక్క పరిస్థితిని సొమ్ము చేసుకుని లూటీ చేయడం కావ్య సంస్కృతి అని విమర్శించారు. ఉదయగిరిలో దోచుకోవడానికి అవకాశాలు లేవని కావలిపై కన్నేశాడని తెలిపారు. కావలిని అన్ని రకాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేయడంతో, వచ్చే రెండేళ్లలో మరింత అభివృద్ధి జరుగుతుందని గుర్తించి కోట్లు కుమ్మరించి టీడీపీ టికెట్టు తెచ్చుకున్నాడని ఆరోపించారు. టీడీపీలో సభ్యత్వం కూడా లేని ఆయన దళారుల ద్వారా చంద్రబాబు, లోకేశ్‌కు భారీగా సమర్పించుకుని ఎన్నికల్లో నిలబడ్డాడని విమర్శించారు. దళారుల ఆధ్వర్యంలో దోపిడీదారులు నడుపుతున్న టీడీపీలో కావ్య చేరి కావలిని కబళించాలని కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ప్రశాంతంగా ఉండే కావలిలో రౌడీమూకలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తన దోపిడీకి అడ్డగా మార్చుకోవాలనే కుట్రలు పన్నుతున్న కావ్యను తరిమికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మేకపాటిని ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న కుమారుడు అభినవ్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి భార్య శ్రీదేవి

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన తండ్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన తనయుడు, యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మండలంలోని కృష్ణంపల్లె, ఆర్లపడియ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతిఒక్కరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. తమ కుటుంబానికి 40 ఏళ్లకుపైగా రాజకీయ చరిత్ర ఉందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తాము సుపరిచితులమేనన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మా నాన్నకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్‌లు అక్కి ప్రమీల, ముట్టుకుందు లక్ష్మీనారాయణమ్మ, కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి, మండల మాజీ కన్వీనర్ అక్కి భాస్కరరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మూలే వినయ్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, వీరశేఖర్, భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి(వింజమూరు): వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి మేకపాటి శ్రీదేవి వింజమూరులో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతూరు, బీసీ కాలనీ, తదితర ప్రాంతాల్లోని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా తన భర్తను, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి అన్నను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టి కృషి



వరికుంటపాడు: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మండలంలోని కనియంపాడుకు చెందిన నాయకులు కార్యకర్తలు శనివారం కలిశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆధ్వర్యంలో దుత్తలూరులోని పార్టీ కార్యాలయంలో మేకపాటిని కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భరోసానిచ్చారు. జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, దారపునేని చెన్నారాయుడు, సర్పంచ్ కే దిలీప్‌కుమార్, సీనియర్ నాయకులు ఆర్ కోటయ్య, గుర్రం భాస్కర్‌రెడ్డి, కే రమేష్, ఆర్ బంగారుబాబు, కే హెబెల్, దావీద్, వెంకటేష్, వినోద్, ఆదాం, మోసే, రమేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

అవ్వా మన గుర్తు ఫ్యాన్

-డమ్మీ ఈవీఎంతో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లూరురాజు ప్రచారం



సీతారామపురం: మండలంలోని నారాయణప్పపేట, పండ్రంగి గ్రామాల్లో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా డమ్మీ ఈవీఎం ప్యాడ్‌ను ఓటర్లకు చూపుతూ మన గుర్తు ఫ్యాన్‌పై ఓటేసి నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. చిన్ననాగంపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, స్థానిక నాయకులు పిడతల ప్రభాకర్, కటారి శ్రీను, బావులూరి శ్రీనివాసులు, పిడుగు నవీన్, కనమర్లపూడి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

కొండాపురాన్ని దత్తత తీసుకుంటా



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

– మేకపాటి అభినవ్‌రెడ్డి



బైక్ ర్యాలీలో పాల్గొన్న అభినవ్‌రెడ్డి

కొండాపురం: మండలాన్ని భవిష్యత్తులో దత్తత తీసుకుని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు అభినవ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 1200 బైక్‌లపై శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆదిమూర్తిపురం నుంచి కొండాపురం వరకు నాలుగు కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ ర్యాలీ అభినవ్‌రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం కొండాపురం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఇదే ఉత్సాహంతో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఉదయగిరి సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ రింగ్ రియాజ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, గూడవల్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులరెడ్డి, సచివాలయ కన్వీనర్ యారం నరసింహారావు, నాయకులు చిమ్మిలి రాజేంద్రప్రసాద్, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, విడవలపాటి మాల్యాద్రి, పరుచూరి మాల్యాద్రి, యారం వెంకటేశ్వర్లు, మహేష్‌రెడ్డి, యారజాల మాల్యాద్రి, పెనుబాకల రవీంద్ర, బీ రవీంద్ర, ఉన్నం నవీన్, వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి గెలుపు మెట్టప్రాంత అభివృద్ధికి మలుపు



మారంరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పద్మావతి

సీతారామపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపు మెట్టప్రాంత అభివృద్ధికి మలుపు అని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకునేందుకు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ఎన్ని అబద్ధాలు అయినా చెబుతారన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఐదేళ్ల పాలనలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధిని చూసి మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చెరుకుపల్లి రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లూరు రాజు, మాజీ ఎంపీపీ కల్లూరు జనార్దన్‌రెడ్డి, స్థానిక నాయకులు గాజులపల్లి వేణుగోపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటరెడ్డి, రమణారెడ్డి, గుర్రం సుబ్బయ్య, పవన్‌కుమార్, నవీన్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అల్లూరు: అల్లూరులో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని అల్లూరు టౌన్ ఏఈ షేక్ మస్తాన్ శనివారం తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

5వ, 4వ తరగతి విద్యార్థులకు
నవోదయ, గురుకుల
లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం.
మార్గదర్శి కోచింగ్ సెంటర్
RTC డిపో ఎదురు, ఆత్మకూరు
కోచింగ్‌కి సంప్రదించగలరు.
CELL 96522 18908, 98662 03927, 9908963196

క్లుప్తంగా

12న ఉచిత ఉపనయనాలు

ఆత్మకూరు : ఆత్మకూరు సీమ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ శంకర్ జయంతి రోజు ఆదివారం స్థానిక శివాలయంలో ఉచిత ఉపనయనాలు నిర్వహించనున్నట్లు ఆ సేవా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మేళ్ల చెరువు శివకుమారశర్మ, వాకాటి మురళీ తెలిపారు. శివాలయ ప్రాంగణంలో వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. పూర్తి వివరాలకు 94404 65814, 92950 05000 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఆరుగురు వలంటీర్ల రాజీనామా

చేజర్ల : మండలంలోని మాముడూరుకు చెందిన ఆరుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కరిముల్లాకు వారు రాజీనామా పత్రాలను అందజేశారు.

నాగులవెలటూరులో ఎమ్మెల్యే ప్రచారం నేడు

చేజర్ల : ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం సాయంత్రం మండలంలోని నాగులవెలటూరులో ఎన్నికల ప్రచారం చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి

పొదలకూరు : పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అభిషేకాలు, పూజలు జరిపించారు. పల్లకిసేవ వైభవంగా జరిగింది. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధే అజెండా

• ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట : ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే వైఎస్సార్‌సీపీ అజెండా అని ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఏఎస్‌పేట మండలంలోని చందులూరుపాడు, చిన్నఅబ్బీపురం, పెద్దఅబ్బీపురం గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోను సొంత పార్టీ వారే ఏకీభవించడం లేదని తెలిపారు. గతంలో చంద్రబాబు తన మేనిఫెస్టోలో ఏ ఒక్కటీ చేయకపోగా ఇప్పుడు మళ్లీ ఎన్నికల ప్రచారానికి కొత్త మేనిఫెస్టో తీసుకొచ్చి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఆయన మేనిఫెస్టోలో అవ్వా, తాతలకు పింఛన్లు సైతం ఎక్కడా ప్రస్తావించకపోవడం అతని మోసానికి నిదర్శనమన్నారు. ఏఎస్‌పేట మండలం అభివృద్ధి చెందింది వైఎస్సార్‌సీపీతోనే అని తెలిపారు. ప్రజలతో మమేకం కాకుండా కూటమి అంటూ కొన్ని పార్టీలను కలుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరడంతో తిరిగి ఆయన్ను సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మెట్ట ప్రాంతమైన ఏఎస్‌పేటలోని ప్రతి గ్రామానికి సోమశిల జలాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు సుభీక్షంగా ఉండాలంటే వైఎస్సార్‌సీపీ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చిన్నచిన్న గ్రామాలకు సైతం రూ.లక్షల నిధులు కేటాయించి సిమెంటు రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ బోయిళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సందానీ, సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటిరెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, రియాజ్ అహ్మద్, ఎస్.వెంకటేశ్వర్లురెడ్డి, కొండా రెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన పుల్లారెడ్డి

ఆత్మకూరురూరల్ : టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రలోభాలకు గురిచేసి టీడీపీలో చేర్చుకున్న వారు తిరిగి వైఎస్సార్‌సీపీలోకి వస్తున్నారు. ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డి, పార్టీ ఆత్మకూరు మండల ఇన్‌చార్జి అమిత్ రెడ్డి సమక్షంలో శనివారం పుల్లారెడ్డి అనే వ్యక్తి వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు.

పుస్తకావిష్కరణ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): టిప్పు సుల్తాన్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి రషీద్ అన్నారు. టిప్పు సుల్తాన్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం నగరంలోని ప్రజాశక్తి బుక్ హౌస్‌లో ఆ జీవిత చరిత్రకు సంబంధిచిన ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రజాశక్తి బుక్ హౌస్ మేనేజర్ అరుణ, ఆవాజ్ కమిటీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం



మహిళకు కరపత్రం అందజేస్తున్న శ్రీకీర్తి

సంగం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తి అన్నారు. మండల కేంద్రమైన సంగంలో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఆమెకు వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారతి సిమెంట్ ట్రేడర్ అధినేత రమేష్ దంపతులు, వడ్డే రాము దంపతులు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్, మసీదు వీధి, కొత్తూరు, పాతూరు తదితర ప్రాంతాల్లో ఆమె ప్రచారం చేశారు. మహిళలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం శ్రీకీర్తి విలేకరులతో మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ఆయనకు ప్రజలు మరోసారి మద్దతు తెలపాలని కోరారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల లక్ష్మి, ఏఎస్‌పేట ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టెం లక్ష్మి, వేణు, షేక్ నయామున్నీషా, జనార్దన్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి విశేష పూజలు

మనుబోలు : మనుబోలు బీసీ కాలనీ సమీపంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారికి శనివారం విశేష పూజలు జరిగాయి. అర్చకుడు శ్రీనివాసులు సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం విశేష పూజలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వినాయకుని దర్శించుకున్నారు.



విశేషాలంకరణలో స్వామి

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోండి



అల్లూరులో సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీనివాసులరెడ్డి

అల్లూరు: సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు కల్పిస్తున్నామని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అల్లూరు ఎస్సై శ్రీనివాసులరెడ్డి కోరారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో శనివారం కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ప్రశాంత ఎన్నికలకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అల్లూరు: అల్లూరులో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని అల్లూరు టౌన్ ఏఈ షేక్ మస్తాన్ శనివారం తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు.

ముగిసిన ఎన్నికల శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న ఆర్‌ఓ వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): స్థానిక డీకేడబ్ల్యూ కళాశాలలో నిర్వహిస్తోన్న చివరి విడత ఎన్నికల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ శిక్షణ తరగతులను పరిశీలించిన నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్ మాట్లాడుతూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు శిక్షణ తగరతులను నిర్వహించి పీఓ, ఏపీఓల విధివిధానాల గురించి క్షుణ్ణంగా వివరించామన్నారు. శిక్షణలో ట్రయల్ పోలింగ్ నిర్వహించి, ఎన్నికల్లో ప్రతి విభాగం చేయాల్సిన అన్ని విధులనూ చేయిస్తూ అవగాహన కల్పించారని వివరించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో మెటీరియల్‌ను పరిశీలించుకోవడం, వాటిని పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మాక్ పోల్ విధానం, ఈవీఎంల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈవీఎంల రీప్లేస్‌మెంట్, వీవీప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు, హౌస్ ఆఫ్ పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తదితర అంశాలపై అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కల్పించారని తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారులకు నమూనా పరీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఏఆర్‌ఓ దేవీకుమారి, ఏఈఆర్‌ఓ ప్రసాద్‌రావు, టీపీఆర్‌ఓ ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

నెల్లూరు(క్రైమ్): ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వి.రేణుక హెచ్చరించారు. శనివారం ఆమె జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.నాగమల్లేశ్వరరెడ్డితో కలిసి జిల్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లతోపాటు తిరుపతి జిల్లా తడ చెక్‌పోస్టు, సూళ్లూరుపేట, గూడూరులోని మద్యం దుకాణాలు, ఓజిలి ఐఎంఎల్ డిపోలను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలు, సరఫరాపై నిరంతర నిఘా ఉంచామన్నారు. నిర్ణీత మోతాదులోనే మద్యం విక్రయాలు జరగాలని, పెద్ద మొత్తంలో విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది, బార్‌ల నిర్వాహకులను హెచ్చరించారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.రేఖ, ఎం.వెంకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిండు మనస్సుతో ఆదరించండి



ఆత్మకూరు పట్టణంలోని ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



చేజర్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



ఆత్మకూరురూరల్ : బోయలచిరివెళ్ల ఎస్సీకాలనీలో..

• వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు : రాష్ట్రంలో ఐదేళ్లుగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆదరించాలని, ఆయన ఎంపిక చేసిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆత్మకూరు పట్టణంలోని 10, 11, 6 వార్డుల పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తల్లి మణిమంజరి, పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు దుకాణాల వద్ద, ఇళ్లకు వెళ్లి కరపత్రాలు అందజేసి సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ అల్లారెడ్డి అనసూయమ్మ, కౌన్సిలర్లు రాధికారెడ్డి, నోటి విజయ్‌జ్యోతి, గుడి సంధ్యా, కల్పన, పార్టీ నాయకులు ముజీబ్, జమీర్, ముతీవర్, ప్రకాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

చేజర్ల : పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఆ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శ ఎర్రగుంట పెంచలయ్య, న్యాయవాది నందా ఓబులేసు పేర్కొన్నారు. చేజర్ల ఎస్సీ కాలనీలో శనివారం సాయంత్రం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ప్రజలకు ఒక్క మంచి కూడా చేయలేదన్నారు. అలాంటి వ్యక్తిని నమ్మవద్దని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు నిజమాల నర్సింహులు, కొప్పోలు వెంకటేశ్వర్లు, ఆంద్ర కాంతారావు, గణేష్, వీరస్వామి, పోలయ్య, లింగగుంట వసంత, వెంకటేశ్వర్లు, శ్యామ్, శ్రీనివాసులు, కుమార్, రవి, వెంకటరమణ, హజరత్తయ్య, మహేష్, పెంచలమ్మ, పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రచార పర్వం

పవిత్ర దైవం జగనన్న

ఆత్మకూరురూరల్ : దళితుల అభివృద్ధి కోసం పథకాలు అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పవిత్ర దైవంగా భావిస్తున్నామని న్యాయవాది నందా ఓబులేసు అన్నారు. మండలంలోని బోయలచిరివెళ్ల ఎస్సీకాలనీలో శనివారం ఇంటింటికీ తిరిగి ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, నాయకులు కొప్పోలు వెంకటేశ్వర్లు, ఆంద్రా కాంతారావు, ఆత్మకూరు వెంకటేశ్వర్లు, నోసిన శ్యామ్, లింగంగుంట శ్రీనివాసులు, కుమార్, రవి, వెంకటరమణ, హజరత్తయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర పేర్కొన్నారు. మండలంలోని కరటంపాడు, రామాపురం, సాతానుపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డికి ఓటు వేయాలని కోరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతపాడు గ్రామంలో..

చేజర్ల : మండలంలోని పాతపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం సంయుక్త కార్యదర్శి కాకుమూరు వెంకటరెడ్డి, షరీఫ్, శివ, మల్లికార్జునరెడ్డి, సూర్య, నర్సింహ, సూర్య, చైతన్య, వంశీ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

సోమశిల : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని అనంతసాగరం ఎంపీపీ పెయ్యాల సంపూర్ణమ్మ కోరారు. మండలంలోని పాత దేవరాయపల్లి గ్రామం ఎస్సీ కాలనీ, తూర్పు వీధిల్లో ఆమె ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందజేశారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ చింతంరెడ్డి కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు సయ్యద్ యస్దాని, చీర్ల భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, అనసూయమ్మ, మస్తానయ్య, మస్తాన్, షబ్బీర్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు. పాతాలపల్లి గ్రామంలో బిజివేముల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అనంతసాగరంలో..

సోమశిల : అనంతసాగరంలో వైఎస్సార్‌సీపీ నేత బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.



చేజర్ల : పాతపాడులో..



ఆత్మకూరురూరల్ : సాతానుపల్లిలో..



సోమశిల : పాత దేవరాయపల్లి గ్రామంలో..



సోమశిల : అనంతసాగరంలో..

పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాట్లు పూర్తి

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరుకానున్న ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం రాజా రమేష్‌ప్రేమ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఉదయగిరిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో 2,336 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఈ నెల 5,6 తేదీల్లో తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 85 ఏళ్లకుపైబడిన వృద్ధులు, దివ్యాంగులు 173 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా, ఇప్పటి వరకు 71 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

డిగ్రీ పరీక్షలకు 893 మంది హాజరు

వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శనివారం నిర్వహించిన డిగ్రీ పరీక్షలకు 63 మంది గైర్హాజరయ్యారని పరీక్షల నిర్వహణాధికారిణి డాక్టర్ మధుమతి తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదు, ఆరో సెమిస్టర్ పరీక్షలకు 113 మంది విద్యార్థులకు గానూ 107 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన నాలుగో సెమిస్టర్ పరీక్షకు 846 మందికి గానూ 786 మంది హాజరయ్యారని తెలియజేశారు.

5వ, 4వ తరగతి విద్యార్థులకు
నవోదయ, గురుకుల
లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం.
మార్గదర్శి కోచింగ్ సెంటర్
RTC డిపో ఎదురు, ఆత్మకూరు
కోచింగ్‌కై సంప్రదించగలరు.
CELL 96522 18908, 98662 03927, 9908963196